



# రెడ్ల సత్రం - శ్రీశైలం



# రెడ్డి వెల్‌ఫేర్ అసోసియేషన్, శ్రీశైలం

(రి.180/1980) - కర్నూలు జిల్లా - ఆంధ్రప్రదేశ్.

☎ : 08524 - 287286, 287145

# నీలం సంజీవరెడ్డి నిలయం - శ్రీశైలం
(వృద్ధాశ్రమం)





రెడ్డి భవనం - తిరుపతి



రాఘవ నిలయం - భద్రాచలం



పారిశ్రామిక శిక్షణా సంస్థ - చిన్నదోర్నాల, ప్రకాశం జిల్లా

# చేయి చేయి కలుపుదాం - సేవ చేయ కదలుదాం

## సమాఖ్య ఆవిర్భావం :

మన సంస్థ, పరమపావనమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్ర సన్నిధిలో మారుతున్న సామాజిక, రాజకీయ, స్థానిక పరిస్థితుల దృష్ట్యా 1980వ సం॥న స్థాపించబడినది. పుణ్యక్షేత్రములందు సత్రాల నిర్మాణం, నిత్య అన్నదానం, యోగ్యత-ఆవశ్యకత ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు సహాయం చేయుట, వృద్ధాశ్రమాల నిర్వహణ, విద్యాలయాల స్థాపన, రెడ్ల మరియు రెడ్డి రాజుల గత వైభవాన్ని ముందు తరాలకు అందించుట మొదలగు సామాజిక కార్యక్రమాలు చేపట్టు ప్రధానోద్దేశ్యముతో ఈ సమాఖ్య ఏర్పాటు గావించడమైనది.

"అన్ని దానములకన్నా అన్నదానం మిన్న" - అను మహాయోగి వేమన గారి మార్గాన పయనిస్తూ, అన్నదానం, శ్రమదానం, జ్ఞానదానం ఇలా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పయనిస్తున్న అఖిల భారత రెడ్ల సంక్షేమ సమాఖ్య వసతులూ-వనరులూ సమీకరించుకొంటూ, సేవామార్గంలో విజయవంతంగా నడుస్తూ, వదాన్యులు (దాతలు) మరియు సేవా సమర్పణ భావంతో పని చేసే కార్యకర్తల వల్ల అసాధ్యాలను కూడ సుసాధ్యం చేయవచ్చునని నిరూపిస్తున్నది.

## 1. ప్రస్తుతం మన సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు :

### 1) పుణ్యక్షేత్రాల వద్ద వసతి గృహాలు :

i) కొండవీటి సేవా సదనం (నిత్యఅన్నదాన సత్రం) - శ్రీశైలం
ii) నీలం సంజీవరెడ్డి నిలయం (కాటేజీల సముదాయం) - శ్రీశైలం
iii) రెడ్డి భవనం-తిరుపతి
iv) రాఘవ నిలయం - భద్రాచలం
v) బాలాజీ భవనం - జమలాపురం - ఖమ్మం జిల్లా.
vi) అతిథి గృహం - ఫిరంగిపురం (కొండవీడు) - గుంటూరు జిల్లా

### 2) విద్యా కార్యక్రమాలు :

i) విద్యాలయాలు - చిన్న దోర్నాల, ప్రకాశం జిల్లా.
ii) విద్యార్థుల వసతి గృహాలు - చంపాపేట, హైదరాబాదు మరియు అనంతపురం
iii) విద్యార్థినుల వసతి గృహం - ఉప్పల్, హైదరాబాదు
iv) పేద, ప్రతిభ గల విద్యార్థులకు ఉపకార వేతనాలు.
v) గ్రూప్-1, సివిల్ సర్వీసు పరీక్షలకు తయారగు పేద ఔత్సాహికులకు సహాయ సహకారాలు.

**3) వృద్ధాశ్రమం :** నీలం సంజీవరెడ్డి నిలయం - శ్రీశైలం.
బాలాజీ భవనం - జమలాపురం - ఖమ్మం జిల్లా. (Ph.: 7989578878)

**4) కళ్యాణ మండపాలు :** 1) శ్రీశైలం 2) శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ 3) భద్రాచలం 4) జమలాపురం


**5) పుస్తక ప్రచురణ :** వేమన చరిత్ర, వేమన పద్యాలు, భక్త మల్లారెడ్డి కథ-రెడ్ల చరిత్ర, రెడ్డి రాజుల చరిత్ర (ఇంగ్లీషు, తెలుగు), చరిత్రలో రెడ్ల ఇంటి పేర్లు-గోత్రాలు
శ్రీశైలం దేవాలయ శాసనాలు - చరిత్ర, చరిత్రలో శైవం రెడ్లు, చరిత్రలో వైష్ణవం రెడ్లు, చరిత్రలో నాయకురాలు నాగమ్మ

### 6) యోగి వేమన మందిర జీర్ణోద్ధరణ :

అనంతపురం జిల్లాలోని కటారుపల్లెలో యోగి వేమన చిహ్నంగా మిగిలిన సమారాధన స్థల జీర్ణోద్ధరణకై మేము కృషి చేస్తున్న సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థవారు ఆ కార్యక్రమాన్ని చేపట్టి దానిని దివ్య యాత్రా స్థలంగా తీర్చిదిద్ది మా సంకల్పానికి సాకార రూపమిచ్చారు. ఈనాడు ఎందరో సందర్శకులు యోగి వేమన మందిర దర్శనం గావించుకొంటున్నారు.

## 2. వర్తమాన నిర్మాణ కార్యక్రమాలు :



### 1) రెడ్డి రాజుల వారసత్వ ప్రదర్శనశాల, కొండవీడు - గుంటూరు జిల్లా

క్రీ.శ. 12 వ శతాబ్దం నుండి క్రీ.శ. 15 వ శతాబ్దం వరకు ప్రముఖంగా పేరు గాంచిన రెడ్డి వంశీయులు గోన, చెఱకు, రేచర్ల, విరియాల, మల్యాల, అద్దంకి, కందుకూరు, కొండవీడు, రాజమహేంద్రవరం రాజ్యాల పాలకులు చెప్పుకోదగినవారు. రెడ్లు తరువాత కాలంలో పాలేగార్లు, సంస్థనాధీశులు, జమీందార్లుగా చెలామణి అయ్యారు. మధ్యయుగ ఆంధ్రదేశంలో సామంత రాజ్యాల ప్రాబల్యం ఎక్కువగా ఉన్నదని చెప్పబడినది. ఈ సామంత పాలకులు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, మత, సాహిత్యాలకు ఎంతోగానో కృషిచేశారు. రెడ్డి రాజులు మధ్యయుగంలో కోటలు, దేవాలయాలు, విగ్రహప్రతిష్టలు, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను, చెరువులు, కాలువలు, బావులు నిర్మాణాలు చేపట్టినారని శిలాశాసనాలు, తామ్రశాసనాలు మరియు సాహిత్య గ్రంథాల యందు ప్రస్తావించారు. అవి మన పూర్వీకుల చరిత్రకు ఆధారాలుగా నిలిచాయి. వాటిని భద్రపరచవలసిన బాధ్యత, అవసరం మన పై ఉన్నది.

రెడ్డి రాజులు కొండవీడును రాజధానిగా చేసికొని నూరు సంవత్సరాలకు పైగా ఆంధ్ర ప్రాంతమును పాలించడం మనకు తెలిసిన విషయమే. కొండవీటి కొండల ప్రాంతమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక కేంద్రముగా అభివృద్ధి పరచే కార్యక్రమాన్ని చేపట్టినందున అచట మన సంస్థ రెడ్డి రాజ్యాల వారసత్వ ప్రదర్శనశాల నిర్మాణమును చేపట్టడమైనది.

### 2) జమలాపురం దేవస్థానం వద్ద సత్ర నిర్మాణం - (బాలాజి భవనం) :

జమలాపురం దేవస్థానం ఖమ్మం మరియు కృష్ణా జిల్లాల యందు ప్రసిద్ధి చెందిన దేవాలయం. స్థానిక రెడ్ల సంక్షేమ సంఘంవారి సహకారంతో దేవస్థానమునకు అతి సమీపముగా ఒక ఎకర స్థలము సేకరించి మన సంస్థకు రిజిష్టరు చేసి యిచ్చినారు. అచట యాత్రికుల వసతి, కళ్యాణ మండపం మరియు ఓ వృద్ధాశ్రమం నిర్మిస్తున్నాము.




నిర్మాణ విరాళముల వివరములు : కొండవీటి మ్యూజియం మరియు జమలాపురం దేవస్థానం వద్ద సత్రం

| వ.సంఖ్య | నిర్మాణ వివరము | మ్యూజియం | జమలాపురం సత్రము |
|---|---|---|---|
| 1. | అడిటోరియం హాలు | రూ. 15 లక్షలు | - |
| 2. | ప్రదర్శనశాల విభాగము | రూ. 15 లక్షలు | - |
| 3. | గ్రంథాలయం | రూ. 10 లక్షలు | - |
| 4. | సమావేశ మందిరం | రూ. 10 లక్షలు | రూ. 10 లక్షలు |
| 5. | కార్యాలయం | రూ. 6 లక్షలు | రూ. 6 లక్షలు |
| 6. | వసతి గది | రూ. 5 లక్షలు | రూ. 4 లక్షలు |
| 7. | వంట గది | - | రూ. 6 లక్షలు |
| 8. | భోజనశాల | - | రూ. 15 లక్షలు |
| 9. | కళ్యాణ మండపం | - | రూ. 15 లక్షలు |

## 3. భావి కార్యక్రమాలు :

1. స్థానిక సహాయ సహకారాలతో ప్రముఖ విద్యాలయ కేంద్రాల వద్ద విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణం.
2. ఇతర పుణ్య క్షేత్రాలలో ధర్మశాలల నిర్మాణం.



విద్యార్థుల వసతి గృహం - చంపాపేట, హైదరాబాద్



విద్యార్థినుల వసతి గృహం - ఉప్పల్, హైదరాబాద్



విద్యార్థుల వసతి గృహం - అనంతపురం

**నిర్మాణ దాతలకు సౌకర్యములు:** 1. గది దాతలకు సంస్థ యందు వారసత్వ సభ్యత్వము. 2. గది దాతల విలాసముతో కూడిన శిలా ఫలకము, వారికి కేటాయించబడిన గదికి ముందు బిగించబడును. 3. పర్వదినములలో తప్ప పుణ్యక్షేత్రములందు మన సంస్థకు గల సత్రములలో సంవత్సరమునకు గది దాతలకు 30 దినములు ఉచిత వసతి ఏర్పాటు చేయబడును.

## అన్నదానం - విరాళములు :

**రూ. 5,116/- ల దాతలు :** దాతలు కోరిన మేరకు వారి నామ, గోత్రాలతో సంవత్సరంలో ఒక పర్యాయం అన్నదానం జరుపబడును.

**రూ.10,116/- ల దాతలు :** గుర్తింపు పత్రము ఇవ్వబడును. దాతలు కోరిన మేరకు వారి నామ, గోత్రాలతో సం॥లో ఒక పర్యాయం అన్నదానం జరుపబడును.

**రూ. 20,116/- ల పై బడిన దాతలు :** గుర్తింపు పత్రము ఇవ్వబడును. దాతల కోరిన మేరకు వారి నామ, గోత్రాలతో సం॥లో ఒక పర్యాయం అన్నదానం జరుపబడును మరియు 10 × 12 సైజు ఫోటో పెట్టుకొనవచ్చును. వారు సత్రం సందర్శించినపుడు గదుల ఖాళీలను బట్టి రాయితీ సౌకర్యంతో వసతి కల్పించబడును.

## జీవిత సభ్యులు :

**రూ. 25,116/- ల దాతలు : పోషకులు**
**రూ. 50,116/- ల దాతలు : రాజపోషకులు**
**రూ. 1,00,116/- ల దాతలు : మహారాజపోషకులు**

1) జీవిత సభ్యత్వము ఇవ్వబడును.
2) గుర్తింపు పత్రము ఇవ్వబడును.
3) వారు సత్రం సందర్శించినపుడు గదుల ఖాళీలను బట్టి రాయితీతో వసతి సౌకర్యం కల్పించబడును.

## ఆన్‌లైన్ ద్వారా గదులు వసతి కొరకు :

ఈ క్రింది వసతి గృహ సముదాయముల యందు ఆన్‌లైన్‌లో గదులను రిజర్వేషన్ www.rwaslm.com మరియు www.srisailamonline.com వెబ్‌సైట్ల ద్వారా చేసుకొను సదుపాయము గలదు.

| వ.సంఖ్య | వసతి గృహము పేరు | వసతి గదుల వివరములు | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | అర్డనరీ Non A.C | డీలక్స్ Non A.C | ఎ.సి | ఎ.సి.సూట్ | కాటేజ | గెస్ట్ హౌస్ |
| 1. | కొండవీటి సేవాసదనం - శ్రీశైలం | 73 | 72 | 22 | - | - | - |
| 2. | నీలం సంజీవరెడ్డి నిలయం - శ్రీశైలం | 25 | 35 | 49 | - | 22 | 1 |
| 3. | రెడ్డి భవనం - తిరుపతి | - | 34 | 110 | 6 | - | - |
| 4. | రాఘవ నిలయం - భద్రాచలం | 7 | 10 | 50 | 4 | - | - |
| 5. | అతిథి గృహం - ఫిరంగిపురం | 4 | - | 4 | - | - | |

**విరాళములు అందచేయు విధానము :** మన సమాఖ్య చేపట్టిన వివిధ కార్యక్రమాలందు అనురక్తి గల్గిన దాతలు తమ విరాళములు నగదు రూపమున గాని లేక చెక్కు / డి.డి.లను **జనరల్ సెక్రటరీ, రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీశైలం - 518 101** పేరున గాని, శ్రీశైల సత్రమందలి సమాఖ్య కార్యాలయం నందు స్వయముగా గాని, పోస్టు ద్వారా గాని చెల్లించి తగు రశీదు పొందగలరు.


అధ్యక్షులు :
**శ్రీ డి. శంకరరెడ్డి (వేమారెడ్డి)**
తాడేపల్లి, గుంటూరు జిల్లా.
సెల్ : 96662 66180

ప్రధాన కార్యదర్శి :
**శ్రీ తోడేటి నరసింహారెడ్డి**
హైదరాబాదు.
సెల్ : 98486 03434

కోశాధికారి :
**శ్రీ ఎమ్.వి. భాస్కరరెడ్డి**
వెలుగోడు.
సెల్ : 94411 93185


**CONTACT PHONE NUMBERS :**

1) అఖిల భారత రెడ్ల సంక్షేమ సమాఖ్య - శ్రీశైలం : 08524 - 287145, ఆఫీసు : 08524 - 287286
2) వసతి గృహ సముదాయం : i. రెడ్ల సత్రం - శ్రీశైలం : (08524) - 287145
   ii. నీలం సంజీవరెడ్డి నిలయం - శ్రీశైలం : 08524 - 288145
   iii. రెడ్డి భవనం - తిరుపతి : 0877 - 2283349
   iv. రాఘవ నిలయం - భద్రాచలం : 08743 - 232329
   v. శ్రీ బొడపాటి సుధాకర్‌రెడ్డి స్మారక అతిథి గృహం - ఫిరంగిపురం : 9490639372
   vi. శ్రీ బాలాజి భవనం - జములాపురం : 9440756309, 9394530392
3) కృష్ణవేణి కళ్యాణ మండపం - శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ : 9493224239
4) వృద్ధాశ్రమం - శ్రీశైలం : 08524 - 288004
5) వేమన విద్యాలయం & ఐటిసి - చిన్న దోర్నాల : 08596-204205, 9440393759
6) విద్యార్థుల వసతి గృహాలు : i. శ్రీ జిట్టా యాదవరెడ్డి - రెడ్డిభవనం - చంపాపేట, హైదరాబాదు : 9490885050
   ii. శ్రీ మెట్టు లక్ష్మినారాయణరెడ్డి స్మారక విద్యార్థినుల వసతి గృహం - ఉప్పల్, హైదరాబాదు : 9848235396
   iii. శ్రీ పుల్లలరేవు ఆదినారాయణరెడ్డి గారి స్మారక విద్యార్థుల వసతి గృహం - అనంతపురం : 08554 - 224255

www.rwaslm.com e-mail : rwasrisailam@gmail.com

**I. శాసనాలు (Epigraphs) :** ఏ రాజుల చరిత్రైనా ముందుగా తెలిసేది ఆ ప్రాంతాలలోని రాతి శాసనాల ద్వారానే. ఎందరో రాజులు తమ పరిపాలనలో చేసిన గొప్ప గొప్ప సంస్కరణలు భావి తరాలకు చిరకాలం గుర్తుండాలనే ఆకాంక్షతో శాసనాలను చెక్కించారు. అదే క్రమంలో రెడ్డిరాజులు కూడా తాము పరిపాలించిన కొండవీడు, రాజమహేంద్రవరం, మోటుపల్లి తదితర ప్రాంతాలలో శాసనాలను చెక్కించారు. వీటిని పరిరక్షించడం మన విధి.

**శిలాశాసనాల ప్రతికృతులను (replicas) ఇంతవరకూ లెక్కించినది (7-2-2018 వరకు) -**

1. పెదకోమటి వేమారెడ్డి ఫిరంగిపురం స్తంభ శాసనం (క్రీ.శ. 1410)
   (134 పంక్తులు, 5 శిలాఫలకాలు, కొలత 4" × 2")
2. మిరియాల ప్రోలిరెడ్డి మొరిపిరాల (వరంగల్ జిల్లా) శాసనం (క్రీ.శ.1181)
   (87 పంక్తులు, 4 శిలా ఫలకాలు, కొలత 4" × 2")
3. చెఱకు బొల్లయరెడ్డి అమరాబాదు (మహబూబ్‌నగర్ జిల్లా) శాసనం
   (క్రీ.శ. 1286, కొలత 4" × 2")
4. రేచర్ల రుద్రారెడ్డి పాలంపేట శాసనం (క్రీ.శ. 1213)
   (204 పంక్తులు, 8 శిలాఫలకాలు, కొలత 4" × 2")

**వంశవృక్షావళులు :** 1323 నుండి వివిధ వంశాల రెడ్డిరాజులు పరిపాలన సాగించారు. వీరి వారసుల గురించి తెలిపేవే వంశవృక్షాలు.

1. కొండవీడు, రాజమహేంద్రవర, కందుకూరి రెడ్డిరాజుల వంశవృక్షావళులు
   (కొలత 9" × 3")
2. రేచర్ల రెడ్డి వంశవృక్షము (ఎలకుర్తి, ఆమనగల్లు, పిల్లలమర్రి ప్రాంతాలు)
   (కొలత 6" × 3")

**నాణాలు**

### II. నాణాలు (Numismatics)

రెడ్డిరాజుల కాలంనాటి నాణాలు పరిశోధకుల దృష్టికి ఇంతవరకు రాలేదు. డా॥ వి.వి.సుబ్బారెడ్డి, డా॥ఈమని శివనాగిరెడ్డి, శ్రీ కల్లి శివారెడ్డి మొదలైనవారు సేకరించిన వివిధ రాజవంశాలకు చెందిన నాణాలను ప్రదర్శనార్థం ఉంచుతారు.



వీరభద్రుడు, కొం...



కొండవీటి నూతన రహదారి



కొండవీటి కోట బురుజు



కొండవీటి కోట

### III. శిల్పాలు (Sculpture)

రెడ్డియుగం నాటి రాజులు, రాణులు, కవులు మొదలైనవారి రాతి, లోహ నమూనా విగ్రహాలను ప్రదర్శించడం జరుగుతుంది.

### IV. చిత్ర ప్రదర్శనశాల (Photo Gallery)

ప్రణయగాథలు, ఉదా: లకుమ నాట్యవిన్యాసాలను తిలకిస్తూ ఉండిన కుమారగిరి రెడ్డి, వసంతోత్సవ దృశ్యాలు, అవచితెట్టివారి దుకాణాలు, మోటుపల్లి రేవులో వాణిజ్య కార్య కలాపాలు మొదలగు నమూనా చిత్రాలు గీయించి ప్రదర్శించడం.

### V. దృశ్య శ్రవ్య ప్రోగ్రాంలు (Audio-Visual)

పెద్దల, పిల్లల వినోదం కోసం కొండవీటి చరిత్ర, ఇంకా ప్రత్యేక డాక్యుమెంటరీలు రూపొందించి ప్రదర్శించడం.

### VI. తాళపత్ర గ్రంథాలు మరియు కావ్యాలు (Inscriptions)

రెడ్డి రాజుల కాలం నాటి కవులు రచించిన మహాకావ్యాలు ఉదా: శ్రీనాథుడు రచించిన శృంగార నైషధం, ఎఱ్ఱాప్రగడ రచించిన మహాభారతం, కుమారగిరి రెడ్డి రచించిన వసంతరాజీయం తదితర గ్రంథాల సేకరించడం మరియు పునర్ముద్రించడం.

వీటితోపాటు గ్రంథాలయం మరియు అతిథి గృహం కూడా నిర్మించటం జరిగింది.

### గ్రంథాలయం (Library)

రెడ్డి రాజ్యాల చరిత్రపై పరిశోధనలు జరిపేవారికి వివిధ గ్రంథాలను అందుబాటులో ఉంచటం. దీనివలన కొండవీడు రెడ్డి రాజ్యాల గురించి మరింత విస్తృత, లోతైన పరిశోధనలు జరగడానికి అవకాశం ఉంది.

### అతిథి గృహం (Guest House)

సందర్శకుల కోసం ప్రత్యేకంగా అఖిల భారతరెడ్డి సంక్షేమ సమాఖ్య, శ్రీశైలం వారు ఏ.సి. మొదలైన ఆధునిక సదుపాయాలతో బొడపాటి సుధాకరరెడ్డి స్మారక అతిథి గృహాన్ని నిర్వహిస్తున్నారు.